జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | మంగళవారం 4 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 183 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం పర్వదినం: సికింద్రాబాద్ బోనాలు, స్పెషల్ ఉత్సవం సూర్యోదయం: 5.40 । సూర్యాస్తమయం: 6.27 చంద్రోదయం: 9.03 । చంద్రాస్తమయం: 8.35 తిథి: బహుళ చవితి రా. 9.07 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.41 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: అతిగండం రా. 10.34 వరకు, తదుపరి సుకర్మ కరణం: బవ ఉ. 9.15 వరకు, తదుపరి బాలువ రా. 9.07 వరకు, తదుపరి కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అటవీ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం

### ఎఫ్ ఆర్ ఓ రమేష్

### గాంధారి, సీతాయిపల్లి బీట్లలో 30 ఎకరాల భూమి స్వాధీనం..

### ట్రెంచ్‌లు తవ్వి అక్రమ దారుల మూసివేత








**గాంధారి, ఆగష్టు 03 (ప్రజాజ్యోతి )**

గాంధారి మండలంలో అటవీ భూముల ఆక్రమణలపై అటవీ శాఖ ఉక్కుపాదం మోపింది. ఇటీవల అన్యాక్రాంతమైన ప్రభుత్వ అటవీ భూములను గుర్తించిన అధికారులు సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టి సుమారు 30 ఎకరాల భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు.గాంధారి రేంజ్ పరిధిలోని గాంధారి బీట్ కంపార్ట్‌మెంట్ నంబర్--767లో ఆక్రమణకు గురైన 15 ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు, భవిష్యత్‌లో మళ్లీ ఆక్రమణలు జరగకుండా భూమి చుట్టూ రక్షణ కందకాలు (ట్రెంచ్‌లు) తవ్వించారు.అదే విధంగా సీతాయిపల్లి బీట్ కంపార్ట్‌మెంట్ నంబర్--807 పరిధిలోని మరో 15 ఎకరాల అటవీ భూమిని కూడా ఆక్రమణదారుల చెర నుంచి విడిపించి ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చారు. అడవిలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ఏర్పాటు చేసిన దారులను పూర్తిగా మూసివేశారు.ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) రమేష్ మాట్లాడుతూ, అటవీ భూముల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ఇటీవల ఆక్రమణకు గురైన ప్రతి అటవీ భూమిని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు సలీమ్, అశ్వక్, బీట్ అధికారులు ప్రకాష్, పర్వీన్ బేగం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులకు తక్షణ ఆమోదం ఇవ్వాలి



### మంత్రి నితిన్ గడ్కారీ

### ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్--సిరిసిల్ల--వేములవాడ--కామారెడ్డి--ఎల్లారెడ్డి--పిట్లం, జాతీయ రహదారికి తక్షణ ఆమోదం ఇవ్వాలి -- కేంద్ర కేబినెట్ మంత్రి నితిన్ గడ్కరీ ని కోరిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. కరీంనగర్--సిరిసిల్ల--వేములవాడ--కామారెడ్డి--ఎల్లారెడ్డి--పిట్లం వరకు ఉన్న సుమారు165 కిలోమీటర్ల రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి, వెంటనే పరిపాలనా మరియు ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని ఢిల్లీలోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం - మిగతా2లో

# గుంతల రోడ్డుకు మోక్షం ఎప్పుడు

సదాశివనగర్, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం ఎన్ హెచ్ 44 నుండి మర్కల్, తిర్మన్‌పల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికి గుంతలు గుంతలుగా మారింది ద్విచక్ర వాహనం దారులకు గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్ కు ఇంతలా మాయంగా మారగా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు పై అధికారులు గమనించి రోడ్డును బాగు చేయించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుచున్నారు.



### ఎస్ఐఆర్ కార్యక్రమం

# పురోగతి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



## పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరిన
# మాజీ మంత్రి ఎమ్మెల్యేప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఆగస్టు 3** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించిన నిజామాబాద్ జిల్లా ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా ఆరోగ్య సంబంధిత సమస్యలు, ప్రభుత్వ వైద్య సంస్థల పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, మందుల లభ్యత, వైద్యులు మరియు సిబ్బంది అందుబాటు, ప్రజారోగ్య సేవల మెరుగుదల తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం ఆరోగ్య శాఖ కు సంబంధించి పలు ప్రతిపాదనలు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ్ కి అందించి మంజూరు చేయవలసిందిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

ప్రతిపాదనలు

1. బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వెంటనే తేవాలని , అలాగే పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.

2. భీంగల్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ )ను రాహత్ నగర్ గ్రామానికి తరలించేందుకు అనుమతి మంజూరు చేయడం, అలాగే రాహత్ నగర్‌లో నూతన పీహెచ్ భవనం నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేయడం గురించి కోరారు

3. భీంగల్‌లో కొత్త పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అర్బన్




ప్రైమరీ హెల్త్ సెంటర్ - యూపీహెచ్ ) ఏర్పాటుకు పరిపాలనా అనుమతి మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు

4. మోర్తాడ్ మండలంలోని పాలెం లేదా తిమ్మాపూర్ గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) ఏర్పాటు కోసం పరిపాలనా అనుమతి మంజూరు చేయవలసిందిగా కోరారు

5. బాల్కొండ మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సి ఎఫ్ సి)కు కొత్త భవన నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు

6. బాల్కొండ మరియు మోర్తాడ్ లో కొత్త పోస్టుమార్టం భవనాల నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు

7. బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని 24ఐ7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (౧౨ఐజం) మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు (జ౨ఐజం)లో అవసరమైన సిబ్బంది మంజూరు చేయడం మరియు ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు

8. బాల్కొండ నియోజకవర్గంలోని (9) ఉపకేంద్ర (౧బ౨ఎ జవత్తీవ) భవనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్ ఎచ్ యం ) నిధులను తక్షణమే విడుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు

9. 18 ఆరోగ్య ఉపకేంద్రాలు / ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ( ఏ ఏ ఎం ) నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేసి, నిధులు విడుదల చేయవలసిందిగా కోరారు .

10. నిజామాబాద్ జిల్లా -- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ( జి జి హెచ్ ) లో ఎం ఆర్ ఐ మెషిన్ ను మంజూరు చేయాలనీ, ఖాళీ పోస్టు లను భర్తీ చేయాలనీ,అత్యవసర అవసరాల కోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించారు.

## ఇందల్వాయి తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ఇందల్వాయి, ప్రజా జ్యోతి ఆగస్టు 3** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఇందల్వాయి తండాలో సర్పంచ్ సుదర్శన్ నాయక్ అధ్యక్షతన తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పసిపిల్లలకు తల్లిపాలు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు బిడ్డ ఆరోగ్యాన్ని, రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి జాన్సన్,స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయా ఆశా కార్యకర్తలు, గ్రామ మహిళలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మక్‌పల్లిలో పారిశుద్ధ్యానికి పెద్దపీట.

చెత్త వేరు చేసే కార్యక్రమానికి గ్రామస్తుల విశేష స్పందన

సర్పంచ్ గుర్రాల లక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామం దిశగా ముందడుగు

సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సర్వే చేసిన ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు

పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామమని ప్రజలకు అవగాహన





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలు గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సర్పంచ్ గుర్రాల లక్ష్మి నాయకత్వంలో చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విశేష సహకారం అందించడంతో గ్రామమంతా పరిశు భ్రత వైపు అడుగులు వేస్తోంది.

గ్రామంలో ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వేరు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడంతో పాటు వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు వివరించారు. తడి చెత్తను కంపోస్ట్ తయారీకి, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు వినియోగించడం ద్వారా గ్రామం మరింత పరిశుభ్రంగా ఉండటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటుగా ఉంటుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ సూచించిన విధంగా మాత్రమే అందించాలని గ్రామస్తులను కోరారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తగిన వైద్య సేవలు పొందాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండనీయకుండా చూడాలని, నీటి ట్యాంకులను మూతపెట్టాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామసర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో తిమ్మక్‌పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి కుటుంబం చెత్తను తప్పనిసరిగా వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ, వ్యాధుల నియంత్రణ వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల ఆరోగ్య రక్షణకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందన్నారు. ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ గ్రామాల లక్ష్య సాధనలో భాగంగా గ్రామంలో చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు అందరూ సహకరించడం వల్ల కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు.

ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు మాట్లాడుతూ, వర్షాకాలంలో ఆరోగ్య పరిరక్షణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చిన్నపాటి అనారోగ్య లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా సమానంగా ముఖ్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

“పరిశుభ్రమైన గ్రామం -- ఆరోగ్యవంతమైన గ్రామం” అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీకి సహకరించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

## బోధన్ ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు...,



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 03 :** బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు నమోదు అయ్యాయి. భూ సమస్యలు, బోధన్ పట్టణం నందు అక్రమంగా వేసిన టీన్ షెడ్ ను తీయించుట గురించి, కుటుంబ కలహాలు, బోధన్ మునిసిపల్ ఏరియా లో రోడ్డు మరమ్మత్తు గురించి, డబల్ బెడ్ రూమ్ లబ్ధి గురించి, కురిసిన భారీ వర్షం కారణంగా ట్రాన్స్ఫర్మేషన్ దగ్గర షార్ట్ సర్క్యూట్ లో మరణించిన రెండు ఆవుల గురించి మొత్తంగా 6 దరఖాస్తులు అందినట్లు కార్యాలయ అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే పీ. సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, కౌన్సిలర్ అబ్దుల్ సమీనా మన్నన్ సమస్య పరిష్కారం...



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 3..** బోధన్ పట్టణంలో నీ నర్సాపూర్ లో కరెంటు స్తంభాలా సమస్యను ఎమ్మెల్యే సార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎలక్షన్లో హామీ ఇచ్చిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సార్, ఐజు గారికి ఆదేశాలు ఇవ్వడంతో నర్సాపూర్‌లో పోల్స్ ఏర్పాటు చేసే పనులు ప్రారంభమయ్యాయి. ప్రజల సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి పరిష్కారం చూపించిన గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ పీ. సుదర్శన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే సమస్యను ఎమ్మెల్యే సార్ దృష్టికి తీసుకెళ్లిన కౌన్సిలర్ అబ్దుల్ సమీనా మన్నన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది ప్రజల సమస్యే ప్రధాన లక్ష్యంగా... అభివృద్ధే ధ్యేయంగా... ప్రజలకు అండగా మన నాయకత్వం ముందుకు సాగుతుంది

## రెండు నెలల్లో పిఆర్సి.



**రెంజల్, ఆగష్టు 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ లో పి ఆర్ టి యు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి,పిఆర్ టీ యూ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అందులో అధ్యక్షులుగా టీ సోమలింగం గౌడ్,ప్రధాన కార్యదర్శిగా కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రఫీక్, తాహేర్, మహిళా అసోసియేట్ అధ్యక్షులు అపర్ణ, ఉపాధ్యక్షులు శంకర్ జాదవ్, కిషోర్ కుమార్, మహిళా ఉపాధ్యక్షులు స్వరూప,రాజశ్రీ, కార్యదర్శి బాలకృష్ణ, అసిఫ్, మహిళా కార్యదర్శి వాజీద్, తబస్సుమ్, కవిత, లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసన మండలి సభ్యులు మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో పిఆర్సి ఇచ్చేటట్లు ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కృష్ణ, నాందేవ్,సాయిబాబా, శ్రీరామ్,సునీల్, మరియు వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## ఇందల్వాయి జడ్.పి.ఎచ్. ఎస్ పాఠశాలలో తాగునీటి మినీ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



**ఇందల్వాయి, ఆగస్టు 03, ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు గ్రామ యంగ్ స్టార్ యూత్ సభ్యులు గొప్ప ఉదారతను చాటుకున్నారు. పాఠశాలలో సుమారు ?65,000 అంచనా వ్యయంతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ రోజు పాఠశాల ప్రాంగణంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి, గంగారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు వచ్చిన యూత్ సభ్యులను ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, యంగ్ స్టార్ యూత్ వ్యవస్థాపకులు ఇట్టెడి ప్రశాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఉప్పల్వాయ్ తరుణ్, యూత్ ఉపాధ్యక్షులు బైరి మదన్ మోహన్, యంగ్ స్టార్స్ యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు.

## గోన్ గోపుల గ్రామంలో నూతన డ్రైనేజ్ పైపుల ఏర్పాటు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఆగస్టు 3** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం గోన్ గోపుల గ్రామం: గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ చరణ్ గౌడ్ గ్రామంలో నూతన డ్రైనేజ్ పైపుల ఏర్పాటు పనులు చేపట్టి పూర్తి చేశారు. ఈ పనుల ద్వారా మురుగు నీరు సక్రమంగా ప్రవహించేలా ఏర్పాట్లు చేయడంతో పాటు వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యకు పరిష్కారం లభించనుంది. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులను స్వాగతిస్తూ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపడడం వల్ల పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి ప్రజారోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని మౌలిక సదుపాయాలు కూడా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# మిత్రుడి కుటుంబానికి రూ.63 వేల ఆర్థిక సహాయం



**బీర్కూర్,ప్రజాజ్యోతి ఆగస్టు 3:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన 1989--90 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అబ్దుల్ ఖదీర్ కుటుంబానికి అతని తోటి మిత్రులు అండగా నిలిచారు. స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.63 వేల ఆర్థిక సహాయాన్ని ఖదీర్ భార్య, కుమారులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్టూరి సంతోష్, సత్యకిరణ్, ప్రభుదాస్, రమేష్ సింగ్, జానకిరామ్, శేషాద్రి యాదవ్, సంబు రాజు, రషీద్, పెండ్యాల కాశినాథ్, హన్మాండ్లు, వెంకటి, వార్డు సభ్యుడు ఖాజా, సదర్ సాబ్ మొహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ



**సదాశివనగర్, ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండలం తిర్మన్‌పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు, అక్షరాభ్యాసం మరియు అన్న ప్రసన్న కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు ఆహారంపై పోషకాల విలువలపై బాలింతలకు అంగన్వాడి మేడం వివరించారు పోషకార లోపాలున్నహారాన్ని తీసుకొని శిశువులకు సమృద్ధిగా పాలను అందించాలని తెలియజేశారు. బాలింతలు సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే శిశువులకు ఎలాంటి వ్యాధులు సుఖవని వయసుకు తగ్గట్టుగా బరువు నువ్వ తగ్గట్టుగా ఎత్తు ఉంటారని బాలింతలకు వివరించారు. నూతనంగా అంగన్వాడి సెంటర్ కు వస్తున్న చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాల్ సింగ్. ఉప సర్పంచ్ మాల రమేష్ రెడ్డి. గ్రామ కార్యదర్శి ఇంతియాజ్ అలీ. అంగన్వాడి టీచర్లు సిద్ధలక్ష్మి. రజిత భాయ్. ఆయాలు లలిత. స్రవంతి. చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో స్వీకరించే ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 80 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని పరిశీలించి, శాఖల వారీగా బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం మండల, డివిజన్ స్థాయిలో ప్రజావాణి

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** జిల్లా ప్రజల సౌకర్యార్థం ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రజావాణి కార్యక్రమం జిల్లా కేంద్రంతో పాటు ప్రతి సోమవారం జిల్లాలోని డివిజన్, మండల స్థాయిలో సమర్పించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు, వచ్చే వారం నుంచి ప్రజావాణి ఫిర్యాదులు కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండల, డివిజన్ స్థాయిలోనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇక నుండి అన్ని మండల కేంద్రాలలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే వారం నుంచి ప్రజావాణి వినతులు, ఫిర్యాదులను మండల, డివిజన్ స్థాయిలోనే సమర్పించాలని ప్రజలను కోరారు.ప్రజలు జిల్లా కేంద్రానికి అనవసరంగా ప్రయాణించి ఇబ్బందులు పడకుండా, తమకు సమీపంలోని మండల, డివిజన్ ప్రజావాణి కార్యక్రమాల్లోనే వినతులు సమర్పించాలని సూచించారు. అక్కడ అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రత్యేక పరిస్థితులు లేదా తప్పనిసరి అవసరం ఉన్న సందర్భాల్లో మాత్రమే జిల్లా కేంద్రానికి వచ్చి వినతులు సమర్పించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**




**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆగస్టు 15న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు.వేదిక, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారి కి కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావనను పెంపొందించేలా విద్యార్థులతో దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ అదనపు స్థానిక కలెక్టర్ ఎన్ వై గిరి. ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ. డి ఆర్ వో పాండు , జెడ్పి సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద టాక్లిలో ప్రక్రియ 100 శాతం పూర్తి



**డోంగ్లి ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం పెద్ద టాక్లిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేందుకు సహకరించిన కాంగ్రెస్ దీూా గణేశ్ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజానంద్ దేశయ్, మండల నాయకులు అభినందించారు. నిర్దేశిత లక్ష్యాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి, ఇతర అధికారులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు......

# గర్గుల్ గ్రామంలో నూతన అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి ఘనంగా భూమిపూజ

సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్

చిన్నారుల విద్య, గర్భిణులు--బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

ఆధునిక సౌకర్యాలతో అంగన్వాడి భవనం నిర్మాణం గ్రామాభివృద్ధికి మరో ముందడుగు



**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో చిన్నారులకు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యతో పాటు గర్భిణులు, బాలింతలకు మెరుగైన ఆరోగ్య, పోషకాహార సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ చేతుల మీదుగా వేదమంత్రాల నడుమ భూమిపూజ కార్యక్రమం జరిగింది. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్యా వాతావరణం, గర్భిణులు మరియు బాలింతలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసే అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆధునిక భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గర్గుల్ గ్రామానికి మంజూరైన ఈ నూతన అంగన్వాడి భవనం పూర్తయిన తర్వాత పిల్లలు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం, ఎత్తు--బరువు పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు, టీకాల కార్యక్రమాలు, గర్భిణులు మరియు బాలింతలకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సలహాలు, అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. నూతన భవనం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరుతాయని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, విద్యావంతుడిగా ఎదగాలంటే అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి గర్భిణి, బాలింత ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతోందని వివరించారు. గ్రామాభివృద్ధిలో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్, అగ్రికల్చర్ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన అంగన్వాడి భవనం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, ప్రజాప్రతినిధులను గ్రామస్తులు కోరారు.

గ్రామ ప్రజలు నూతన అంగన్వాడి కేంద్ర నిర్మాణాన్ని హర్షిస్తూ, ఈ భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులకు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య, పౌష్టికాహారం, గర్భిణులు మరియు బాలింతలకు మెరుగైన ఆరోగ్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మహిళా, శిశు సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ అంగన్వాడి కేంద్ర నిర్మాణం నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

# గూడెంలో బాల వికాస వాటర్ ప్లాంట్‌లో కార్డు విధానానికి శ్రీకారం

**గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం**



**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ సేవలందిస్తున్న బాల వికాస్ వాటర్ ప్లాంట్‌లో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా కార్డు ఆధారిత నీటి పంపిణీ విధానాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ నూతన విధానాన్ని గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ అధికారికంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఇప్పటివరకు గ్రామ ప్రజలు వాటర్ ప్లాంట్‌లో తాగునీరు పొందేందుకు రూ.5 నాణెం (కాయిన్)ను యంత్రంలో వేసి నీటిని తీసుకునే విధానం అమలులో ఉండేది. అయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇకపై కార్డు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్డును రీచార్జ్ చేసుకుని అవసరమైన సమయంలో సులభంగా స్వచ్ఛమైన తాగునీటిని పొందే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు నిరంతరం అందించడం గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలానుగుణంగా సాంకేతిక మార్పులను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తోందన్నారు. కార్డు విధానం ద్వారా ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు నగదు వినియోగం అవసరం లేకుండా సులభంగా నీటిని పొందవచ్చని వివరించారు. గ్రామస్థులు కూడా ఈ నూతన విధానాన్ని స్వాగతిస్తూ గ్రామంలో ఆధునిక సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన గ్రామపంచాయతీని అభినందించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను మరింత విస్తరించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్గుల్ అంగన్‌వాడీ టీచర్ పోస్టుల్లో స్థానిక మహిళలకే అవకాశం కల్పించాలి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన

గర్గుల్ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్

గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

-- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో నూతనంగా భర్తీ చేయనున్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల్లో గ్రామానికి చెందిన అర్హులైన స్థానిక మహిళలకే అవకాశం కల్పించాలని కోరుతూ గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణి కార్యక్రమంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల ఆకాంక్షలు, స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు, అంగన్‌వాడీ సేవల నాణ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ విజ్ఞప్తిని చేసినట్లు ఆమె తెలిపారు.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, గర్గుల్ గ్రామంలో ఇటీవల అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించిన నేపథ్యంలో గ్రామానికి చెందిన అర్హులైన మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్థానిక మహిళలు గ్రామ పరిస్థితులు, ప్రజల అవసరాలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, గర్భిణీలు, బాలింతల సంక్షేమంపై పూర్తి అవగాహన కలిగి ఉంటారని, అలాంటి వారికి అవకాశం కల్పిస్తే అంగన్‌వాడీ సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని వివరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పిల్లలకు పౌష్టికాహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, చిన్నారుల విద్యాభ్యాసానికి తొలి మెట్టుగా, గర్భిణీలు, బాలింతలు, యుక్తవయసు బాలికల ఆరోగ్య సంరక్షణకు కీలక కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. అలాంటి బాధ్యతాయుతమైన పదవుల్లో గ్రామానికి చెందిన మహిళలు పనిచేస్తే ప్రజలతో సత్సంబంధాలు నెలకొని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత విజయవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు.

అలాగే స్థానిక మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించడం వల్ల గ్రామీణ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు మహిళల సాధికారతకు కూడా దోహదపడుతుందని చెప్పారు. గ్రామ యువతులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఈ సమయంలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వడం న్యాయసమ్మతమైన నిర్ణయమవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యను శ్రద్ధగా విని సంబంధిత శాఖ అధికారులతో చర్చించి ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని ఆమె పేర్కొన్నారు.

గ్రామ ప్రజల తరఫున సమర్పించిన ఈ వినతిపత్రంలో స్థానిక అర్హత కలిగిన మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం సహకరించాలని కోరారు. స్థానికులే అంగన్‌వాడీ టీచర్లుగా పనిచేస్తే చిన్నారుల నమోదు, హాజరు, పౌష్టికాహార పంపిణీ, గర్భిణీలు, బాలింతల పర్యవేక్షణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని వినతిపత్రంలో వివరించారు.

ప్రజావాణిలో గ్రామ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ చర్యలను గ్రామస్తులు అభినందించారు. ప్రజల తరఫున నిరంతరం అధికారులను కలిసి సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు రవితేజ గౌడ్, స్వామి, భాను, శ్యాం, రాజేష్, గ్రామ పెద్దలు నరసింహులు, కుమార్ గౌడ్, నిస్సి తదితరులు పాల్గొన్నారు. స్థానిక మహిళలకు న్యాయం జరిగే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని వారు తెలిపారు.

గర్గుల్ గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం సానుకూల నిర్ణయం తీసుకుని స్థానిక మహిళలకు అవకాశం కల్పిస్తుందనే ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి, మహిళల ఉపాధి, చిన్నారుల సంక్షేమం అనే మూడు ప్రధాన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తాత్కాలికంగా తల్మడ్ల రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేతకు అనుమతి

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా తల్మడ్ల యార్డు వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నెం. 569 ఎ ను తాత్కాలికంగా మూసివేయడానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అనుమతి మంజూరు చేశారు. ఈ మేరకు జూలై 31, 2026న ఉత్తర్వులు జారీ చేశారు. ముద్‌ఖేడ్--మెడ్చల్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా అండర్ బ్రిడ్జి విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో, రెండు నెలల పాటు ఆర్ యు బి నెం. 569 ఎ ను మూసివేసి, వాహనాలను నెం. 570 ఎ ద్వారా మళ్లించాలని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనపై పోలీసు శాఖ, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, జిల్లా పంచాయతీ అధికారుల నుంచి నివేదికలు తీసుకున్నారు. ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని పోలీసు శాఖ నివేదించింది. అలాగే ఆర్ అండ్ బీ, రెవెన్యూ శాఖలు కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపాయి. అయితే, గ్రామస్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ అండర్‌పాస్ మార్గంలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి కి సూచించారు. రైల్వే అధికారులు మూసివేత సమయంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు, డైవర్షన్ సూచికలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ మార్గంలో ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించడం వంటి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి



**సదాశివనగర్, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుందని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం సదాశివనగర్ మండలం లోని యాచారం గ్రామంలో ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో సంగెం అజిత్ (09 సంవత్సరాలు) అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాలుడిని ప్రభుత్వ ఆసుపత్రి, కామారెడ్డికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు. ఘటన అనంతరం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించి, దాని ఆధారంగా ట్రాక్టర్ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని ఎస్సై పుష్పరాజ్. అన్నారు.

## అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్






**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** జిల్లాలో అటవీ ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు, గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన ప్రతిపాదనలు, అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అటవీ శాఖాధికారి (డీఎఫ్‌వో)తో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు సంబంధిత నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ తండా నుండి లింగోజిపల్లి గ్రామంలోని పోచమ్మ ఆలయం వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన అనుమతులు, సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు.గాంధారి మండలంలోని వెంకటాపూర్ తండా, గండివేట్ తండా, హేమ్లానాయక్ తండాలలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద అర్హులైన గిరిజనులకు అటవీ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసే అంశాన్ని సమీక్షించారు.అలాగే లింగంపేట మండలం రాంపల్లి తండాలో అర్హులైన ఎస్‌టీలకు ఇళ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం, ఐకేపీ భవన నిర్మాణం వంటి అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించి, సంబంధిత ప్రతిపాదనలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనం కలెక్టర్ విక్టర్ . అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి.సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు





**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** ప్రతి ఏటా ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిస్తారు.

ఈ వారోత్సవాల్లో భాగం అవగాహన సదస్సులు గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించడం.

ముర్రుపాల ప్రాముఖ్యత బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టడం వల్ల కలిగే రోగనిరోధక ప్రయోజనాలను తెలపడం,పరిపూర్ణ ఆహారం,తొలి 6 నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, నీళ్లు కూడా పట్టకూడదని చైతన్యపరచడం,

తల్లి ఆరోగ్యం పాలిచ్చే తల్లులకు అవసరమైన పోషకాహారం మరియు శారీరక జాగ్రత్తలపై ఐసీడీఎస్ సిబ్బంది మార్గదర్శకాల మేరకు రామారెడ్డి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శోభ, సుధారాణి, కమల, ఆయా సెంటర్ల హెల్పర్లు, లబ్ధిదారులు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో చిన్నారులకు విద్యా కానుక ఎం ఈ ఓ శ్రీహరి




**గాంధారి, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి )** ప్రభుత్వ పాఠశాలల్లో చేరే చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి అన్నారు. గాంధారి మండలంలోని గౌరారం ప్రాథమిక పాఠశాల ప్రీ--ప్రైమరీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో 18 మంది చిన్నారులకు గ్రామ సర్పంచ్ సువర్ణ--అనిల్ గౌడ్‌తో కలిసి పుస్తకాలు, పలకలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చిన్నారులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ చదువుతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ అలవాటు చేయాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టికాహారం, నాణ్యమైన బోధన, అవసరమైన విద్యా సామగ్రి అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాజుల కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు సరిత, ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, సత్యనారాయణ, నవనీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులకు తక్షణ ఆమోదం ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, జాతీయ రహదారి అభివృద్ధి వల్ల తెలంగాణ ఉత్తర, పశ్చిమ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభించడంతో పాటు మహారాష్ట్రతో అనుసంధానం మరింత బలపడుతుందని వివరించారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈ ప్రతిపాదనకు తక్షణ ఆమోదం తెలిపి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా పరిశీలనలు పూర్తయ్యాయని, తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ తుది ఆమోదం కోసం ప్రతిపాదన ఎదురుచూస్తోందని తెలిపారు. ప్రతిపాదిత జాతీయ రహదారి ఎన్‌హెచ్--563 (కరీంనగర్), ఎన్‌హెచ్--44 (కామారెడ్డి), ఎన్‌హెచ్--765డీ (ఎల్లారెడ్డి), ఎన్‌హెచ్--161 (పిట్లం)లను అనుసంధానించే కీలక కారిడార్‌గా మారుతుందని వివరించారు. ఈ మార్గం ద్వారా ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణా, వ్యవసాయం, వాణిజ్యం, పారిశ్రామిక రంగం, పర్యాటక రంగాలకు విశేష ప్రోత్సాహం లభిస్తుందని, ముఖ్యంగా వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు చేరుకోవడం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. అలాగే ఈ ప్రతిపాదనకు కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నుంచి ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం లభించిందని, అనంతరం అవసరమైన సాంకేతిక నివేదికలు, గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ తదితర వివరాలు సమర్పించామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర రోడ్లు--భవనాల శాఖ మంత్రి 2024లో కూడా ఈ రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో కరీంనగర్--పిట్లం 165 కిలోమీటర్ల జాతీయ రహదారి ప్రతిపాదనకు తక్షణ ఆమోదం తెలిపి, పరిపాలనా మరియు ఆర్థిక అనుమతులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ కేంద్ర కేబినెట్ మంత్రి నితిన్ గడ్కరీ ని కోరారు.

## విద్యుత్ వైర్ తగిలి రైతు మృతి



**సదాశివనగర్, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం కుప్రియ గ్రామంలో విద్యుత్ వైరు తగిలి మృతి చెందినట్లు ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. తెలిపిన వివరాల ప్రకారం సదాశివనగర్ మండలంలోని కుప్రియల్ గ్రామానికి చెందిన పెనుగొండ ఎల్లయ్య (వయస్సు సుమారు 55 సంవత్సరాలు) ప్రమాదవశాత్తు పందుల నుంచి చెరకు పంటను రక్షించేందుకు వ్యవసాయ పొలం చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ ఫెన్సింగ్ వైర్‌ను తాకడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించి దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

# రంగనాథ్ తప్పిస్తారా !

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చుట్టూ న్యాయపరమైన ముళ్లకంప అల్లుకుంటోంది. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే లేదా ఒకరి తర్వాత ఒకరుగా ఏకంగా ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులు ఈ ఏజెన్సీ తీరుపై, దాని అధిపతి ఐపీఎస్ అధికారి ఎ.వి. రంగనాథ్ వైఖరిపై తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేయడం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. బుల్డోజర్ సంస్కృతి, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలకు దిగడం, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం వంటి చర్యలపై న్యాయస్థానం చేసిన ఘాటు వ్యాఖ్యలు హైడ్రా భవిష్యత్తును ప్రశ్నార్థకంలోకి నెట్టాయి.లోతుకుంట భూ వివాదానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో రంగనాథ్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించినంది. హైడ్రాను పౌరాణిక రాక్షస మృగంతో పోల్చిన న్యాయమూర్తి, తమను తాము సూపర్ కాప్స్ గా భావించుకోవడం చెల్లదని స్పష్టం చేశారు. కేవలం ఈ ఒక్క బెంచ్ మాత్రమే కాకుండా, ఇతర న్యాయమూర్తులు కూడా వేర్వేరు పిటిషన్లపై విచారణ సందర్భంగా నోటీసులు ఇవ్వకుండా చేపడుతున్న ఆకస్మిక చర్యలను, విచారణాధికారాల అతిక్రమణను తీవ్రంగా తప్పుబట్టారు. స్వయంగా కమిషనర్ రంగనాథ్ దాదాపు 62 కోర్టు ధిక్కరణ కేసుల్లో నిందితుడిగా ఉండటం న్యాయవ్యవస్థ తీవ్రంగా పరిగణించిన అంశంగా మారింది. హైడ్రా చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన డ్రీమ్ ప్రాజెక్టుగా, బ్రాండ్ హైదరాబాద్ పునరుద్ధరణగా ప్రచారం చేసుకున్నారు. ప్రారంభంలో ప్రజల నుంచి, పర్యావరణ వేత్తల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించినప్పటికీ, రోజువారీ కార్యకలాపాల్లో చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకపోవడమే ప్రస్తుతం ఏజెన్సీకి గొడ్డలిపెట్టుగా మారింది. ప్రతిపక్షాల విమర్శల కంటే కూడా, న్యాయస్థానాలు వరుసగా ఇస్తున్న ప్రతికూల తీర్పులు, వ్యాఖ్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా, పాలనాపరంగా పెద్ద సవాలుగా పరిణమించాయిహైకోర్టు ఏకంగా సీఎస్‌ను ఉద్దేశించి న్యాయసమ్మతమైన ఆదేశాలను గౌరవించే అధికారిని నియమించండి అని స్పష్టమైన సూచన చేయడంతో ఇప్పుడు బంతి రేవంత్ రెడ్డి కోర్టులోకి చేరింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి రంగనాథ్‌ను అదే పోస్టులో కొనసాగిస్తే, అది ప్రభుత్వం , న్యాయవ్యవస్థ మధ్య మరింత ఘర్షణ వాతావరణానికి దారితీసే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం ఆశించిన హైడ్రా అసలు లక్ష్యం పక్కదారి పట్టి, కేవలం చట్టవిరుద్ధమైన ఏజెన్సీగా ముద్రపడే ప్రమాదముంది. ఈ పరిణామాలతో ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డి త్వరితగతిన నిర్ణయం తీసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎ.వి. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి, మరొక అధికారికి బాధ్యతలు అప్పగించడం ద్వారా కోర్టు ఆదేశాలను గౌరవించినట్లవుతుందని, అలాగే ఏజెన్సీపై పడిన మరకను చెరిపేసి చట్ట పరిధిలోనే ఆక్రమణలపై చర్యలు కొనసాగించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రాబోయే రెండు మూడు రోజుల్లో హైడ్రా నాయకత్వ మార్పుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**రంగనాథ్ పనులకు ఫుల్ పబ్లిసిటీ**

హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చేపట్టిన సంస్కరణల సత్ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు దుర్గంధంతో అలమటిస్తూ, ఆక్రమణల కోరల్లో చిక్కుకుని మురుగు నీటి కుంటలా మారిన ఉప్పల్ నల్లచెరువు'.. నేడు కన్నులపండువగా, ఆహ్లాదకరమైన వాతావరణంతో పునరుజ్జీవం పోసుకుంది. చెరువును ఆధునీకరించి, సుందరీకరించిన తీరుపై ఉప్పల్ నివాసితులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుంచి హైడ్రా కమిషనర్ రంగనాథ్ , సిబ్బందిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.కొన్నేళ్లుగా నల్లచెరువు పరివాహక ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు వేయడం, ప్లాస్టిక్ చెత్తతో నింపేయడం, అక్రమ నిర్మాణాలు వెలియడంతో చెరువు తన ఆస్తిత్వాన్ని కోల్పోయే స్థితికి చేరింది. వర్షం వస్తే చాలు పరిసర కాలనీలైన పీఏసీఎస్ కాలనీ, ఉప్పల్ ప్రధాన రహదారులు జలమయమయ్యేవి. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన హైడ్రా, జీహెచ్ఎంసీతో కలిసి సమగ్ర కార్యాచరణను చేపట్టింది. చెరువు పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించడమే కాకుండా, టన్నుల కొద్దీ పూడిక, చెత్తాచెదారాన్ని స్వల్పకాలంలోనే తొలగించి చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచింది.చెరువులోకి మురుగునీరు నేరుగా చేరకుండా డైవర్షన్ ఛానెళ్లను ఏర్పాటు చేసి, గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించారు. చెరువు కట్టను బలపరిచి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, సందర్శకుల కోసం సుందరమైన బెంచీలు, పచ్చదనంతో కూడిన ల్యాండ్‌స్కేపింగ్‌ను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళల్లో ఉప్పల్ వాసులు, చిన్నారులు, వృద్ధులు ప్రశాంతంగా గడిపేందుకు ఈ ప్రాంతం ఒక అద్భుతమైన వాకింగ్ అండ్ రీక్రియేషన్ స్పాట్ గా రూపాంతరం చెందింది.హైడ్రా పనుల పుణ్యమా అని దుర్గంధం, దోమల బెడద నుంచి విముక్తి లభించిందని, ఆస్తి విలువలు కూడా పెరిగాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా చెరువు బిఫోర్ ? ఆఫ్టర్ వీడియోలు, ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేవలం కూల్చివేతలకే పరిమితం కాకుండా.. ప్రజాధనం వృథా కాకుండా చెరువులను పునరుద్ధరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో హైడ్రా తన ప్రత్యేక ముద్రను వేసిందని నెటిజన్లు, ఉప్పల్ వాసులు కొనియాడుతున్నారు.

# కాంగ్రెస్‌తో కటీఫ్... మల్లన్న యాక్షన్ ప్లాన్ రెడీ

**హైదరాబాద్ :** చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇప్పుడు తన రాజకీయ ప్రయాణంలో అత్యంత కీలకమైన సవాలును ఎదుర్కొంటున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం ఆ పార్టీతో తెగదెంపలు చేసుకుని సొంత రాజకీయం మొదలుపెట్టారు. వచ్చే ఏడాది మార్చితో ముగియనున్న తన పదవీకాలం ముగిసేలోపు మళ్లీ అదే స్థానం నుంచి స్వతంత్ర వేదిక ద్వారా గెలవాలనే లక్ష్యంతో సుదీర్ఘ పాదయాత్రకు రూపకల్పన చేస్తున్నారు. ఈ కొత్త నిర్ణయం ఆయన భవిష్యత్తును పూర్తిగా మార్చే అవకాశం ఉంది.గతానికి ఇప్పటికి మల్లన్న పొలిటికల్ ఇమేజ్‌లో చాలా స్పష్టమైన మార్పు వచ్చింది. ఒకప్పుడు తీన్మార్ మల్లన్న అంటే డిజిటల్ మీడియా ద్వారా ప్రభుత్వాలను అక్రమాలను ప్రశ్నించే హార్డ్‌కోర్ వాయిస్‌గా యూత్‌లో విశేషమైన ఆదరణ ఉండేది. ఆ ప్లాట్‌ఫామ్ తెచ్చిపెట్టిన క్రేజ్‌తోనే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడే లక్షలాది ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆ తదనంతరం కాంగ్రెస్‌లో చేరి ప్రత్యర్థులను తట్టుకుని ఎమ్మెల్సీ పీఠాన్ని అధిరోహించ గలిగారు. కానీ కాలక్రమేణా ఆయన అనుసరించిన విధానాలు మారడంతో ప్రజల్లో ఆయనపై ఉన్న సానుకూల దృక్పథం నెమ్మదిగా కరిగిపోతూ వచ్చింది.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన ఎంచుకున్న రాజకీయ దారి ఆయన పునాదులనే కదిలించిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. బీసీ ఐక్యత పేరుతో కొన్ని వర్గాలను



ఉండవు. ప్రధాన పార్టీలు ఈ విస్తృత నియోజకవర్గంపై పట్టు సాధించేందుకు క్షేత్రస్థాయి నుంచి పక్కా వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ వైపు నుంచి అధికారిక అభ్యర్థి బరిలో ఉంటారు కాబట్టి పోటీ మరింత తీవ్రంగా ఉంటుంది. ఇలాంటి త్రిముఖ లేదా చతుర్ముఖ పోరులో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ లేకుండా కేవలం సొంత ఇమేజ్‌తో బరిలోకి దిగడం పెద్ద సాహసమే. అందుకే పాదయాత్ర ద్వారా మళ్లీ జనం లోకి వెళ్లి కోల్పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించుకోవాలని ఆయన తీవ్రంగా

ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తూనే ఇతర కులాలను సమాజంలోని కొన్ని విభాగాలను తీవ్రంగా విమర్శిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యలు ఆయనకున్న న్యూట్రల్ ఎడ్యుకేటెడ్ ఓటర్ బేస్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. విద్యావంతులు గ్రాడ్యుయేట్లు ఓటేసే ఎమ్మెల్సీ నియోజకవర్గంలో వ్యక్తిగత దూషణల కంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో మల్లన్న తన పాత ఇమేజ్‌ను పోగొట్టుకుని దారి తప్పిన నాయకుడిగా మిగిలిపోయారనే విమర్శలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి.రాబోయే ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలం ఓటు బ్యాంకు అండగా

భావిస్తున్నారు.పాదయాత్రలు చేయడం తేలికే అయినా పట్టభద్రుల మైండ్ సెట్‌ను మార్చడం మల్లన్నకు అంత సులభం కాకపోవచ్చు. ఒకవేళ పాదయాత్ర చేసినా కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఓట్లు సాధించలేకపోతే గత కొన్నేళ్లుగా ఆయన చుట్టూ ఉన్న పొలిటికల్ హడావుడి ప్రసహనంలా మారుతుంది. తన పాత ఇమేజ్‌ను తిరిగి తెచ్చుకుని విద్యావంతులను మెప్పించే సరైన అజెండాతో వస్తే తప్ప రాబోయే ఎన్నికల పోరు ఆశాజనకంగా ఉండే అవకాశం లేదు. లేకపోతే ఆయనను పట్టించుకునే వారే కరువవుతారు.

## అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**బద్వేలు :** బద్వేలు నియోజకవర్గం,అట్లూరు మండలం,అట్లూరు క్రాస్ రోడ్ లో సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రజలను నేరుగా కలిసి గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరికి అయినా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. సంక్షేమం కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎక్కడా వెనకడుగు వేయడం లేదన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆదాయ వనరులు తక్కువగా ఉన్నప్పటికీ అభివృద్ధి మరియు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.×అభివృద్ధి విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా గుంతలు లేని రహదారుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలాగే అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు భోగాపురం విమానాశ్రయం ప్రారంభం కూడా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడిందన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, అట్లూరు మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి

### -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో ఓటర్ల వివరాలు నమోదు చేసే సమయంలో అనేక పొరపాట్లు జరిగినట్లు గుర్తించామని, వాటి కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు పెద్ద ఎత్తున అందుతున్నాయని తెలిపారు. అందువల్ల బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని, యాదృచ్ఛికంగా ఓటర్ల వివరాలను పరిశీలించి అన్ని లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. అనంతరం తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే అన్ని స్థాయిల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించిన మీటింగ్ మినిట్స్ ను పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయశీ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. అదన కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ.తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఎ పక్రియ 100 పూర్తి

### సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**డోంగ్లి ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో 100% ఎస్.ఐ.ఆర్ పనులు పూర్తి: (బి ఎల్ ఎ) సంతోష్ మరియు మధు మానేవార్ సురేష్ కు ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజానన్ దేశాయ్ గారు మండల పరిధిలోని లింబూర్ గ్రామంలో ఎస్.ఐ.ఆర్ ఎస్ ఇ అర్ సంబంధించిన పనుల ను 400 శాతం విజయవంతంగా పూర్తి చేసిన (బి ఎల్ ఎ) సంతోష్ మరియు మధు సురేష్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజానన్ దేశాయ్ గారు వారి సేవలను కొనియాడారు. నిర్దేశిత లక్ష్యాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి, ఇతర అధికారులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బచవార్ లక్ష్మణ్ గారు మాజీ ఎంపీటీసీ దీనదయాల్ గారు సర్పంచ్ సుజాత శివ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గారు పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

- గౌరారంలో అవగాహన సదస్సు
- సుకన్య సమృద్ధి యోజనపై విస్తృత ప్రచారం



**గాంధారి, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి )** బాలికల భవిష్యత్‌ను కాపాడాలంటే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. 'బేటీ బచావో--బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా సోమవారం గాంధారి మండలం గౌరారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా మహిళా సాధికారత విభాగం సిబ్బంది తులసి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల చదువుకు ఆటంకం కలిగించడంతో పాటు ఆరోగ్యపరమైన సమస్యలకు దారితీస్తాయని వివరించారు. బాలల హక్కులు, ఆడపిల్లల ఉన్నత విద్య ప్రాధాన్యం, మహిళల రక్షణ చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 181, 100, 1098, 112 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఆడపిల్లల భవిష్యత్‌కు ఆర్థిక భరోసా కల్పించే సుకన్య సమృద్ధి యోజన ప్రయోజనాలను వివరించి, ప్రతి అర్హ బాలికకు ఖాతా ప్రారంభించాలని కోరారు. గ్రామ సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి బాలికకు సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరిపించేలా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మహేశ్వరి, ఏఎన్ఎం అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, లబ్ధిదారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజినెస్

### రూ.5 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద.. వరుసగా నాలుగో సెషన్‌లోనూ లాభాలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో చర్చలు ఉంటాయని ప్రకటించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. దాంతో చమురు ధరలు మరోసారి దిగొచ్చాయి. విదేశీ మదుపర్ల పెట్టుబడులు కలిసొచ్చాయి. దాంతో సూచీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ లాభాల్లో ముగిశాయి. మదుపర్ల సంపద ఒక్క సెషన్‌లోనే రూ.5 లక్షల కోట్ల మేర పెరిగింది. ఇవాళ ఉదయం సెన్సెక్స్ 78,883.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,094.64) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,895.10 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి సెన్సెక్స్ 544.39 పాయింట్లు లాభపడి 78,639.03 వద్ద ముగిసింది. నిఫ్టీ 390.70 పాయింట్లు పెరిగి 24,774.30 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.31 వద్ద ఉంది. సెన్సెక్స్ 30లో ఇండిగో, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎటర్నల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, టాటాస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 83.83 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,054.64 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### యాపిల్ కీలక నిర్ణయం!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ వేగంగా విస్తరిస్తూ.. సైబర్ సెక్యూరిటీ రంగంపైనా ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో.. టెక్ దిగ్గజం యాపిల్ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీ పరిశోధకులు ఒకేసారి సమర్పించగలిగే సెక్యూరిటీ రిపోర్టుల సంఖ్యపై పరిమితి విధించింది. దీనికి ప్రధాన కారణం.. చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్ సహాయంతో పెద్ద ఎత్తున భద్రతా లోపాలకు సంబంధించిన సమస్యలు రావడమే. దీంతో ప్రతి రిపోర్టును పరిశీలించడం యాపిల్ బృందానికి భారంగా మారిందని కంపెనీ తెలిపింది. యాపిల్‌లో ప్రతి సెక్యూరిటీ రిపోర్టును నిపుణులు విడిగా పరిశీలించి, అందులో నిజంగా లోపం ఉందా?, లేదా?.. అనే విషయాన్ని నిర్ధారిస్తారు. కానీ.. ఇటీవల ఏఐ సృష్టించిన అనేక రిపోర్టుల్లో వాస్తవానికి సంబంధం లేని లేదా.. కేవలం ఊహాజనిత సమస్యలు ఎక్కువగా ఉండటంతో, వాటిని పరిశీలించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోంది. ఈ కారణంగా నిజమైన భద్రతా లోపాలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే ప్రక్రియ ఆలస్యం కావచ్చని కంపెనీ భావించింది. అందుకే ఒకేసారి ఓపెన్‌గా ఉంచే సెక్యూరిటీ రిపోర్టుల సంఖ్యపై పరిమితి విధించడం జరిగింది. అయితే.. ఏఐ వల్ల ప్రతికూలతలే కాకుండా ప్రయోజనాలు కూడా ఉన్నాయని యాపిల్ చెబుతోంది. కొన్ని ఏఐ సిస్టమ్‌లు మ్యాక్‌ఓఎస్‌లో చాలా తక్కువ సమయంలోనే 50కు పైగా సంభావ్య భద్రతా లోపాలను గుర్తించాయి. వాటిలో కొన్ని చాలా కీలకమైనవిగా ఉండటంతో యాపిల్ వెంటనే సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ల ద్వారా వాటిని పరిష్కరించింది.

## ప్రమాదాల నివారణలో కీలక అడుగు..

# దశలవారీగా వీ2వీ వ్యవస్థ



ఇంటర్నెట్ డెస్క్: ప్రమాదాల నివారణ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రోడ్డు భద్రతలో భాగంగా వాహనాలు పరస్పరం ఢీకొట్టకుండా వాహనాలు ఒకదానితో ఒకటి మాట్లాడుకునేలా వెహికల్ టు వెహికల్ కమ్యూనికేషన్ (వీ2వీ) సిస్టమ్‌ను దశలవారీగా అమలు చేయనుంది. ఇందుకు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్‌ను కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జారీ చేసింది. వీ2వీ వ్యవస్థలో భాగంగా.. వాహన వేగం, స్థానం, ప్రయాణ దిశ, యాక్సిలరేషన్ వంటి తదితర రియల్ టైం సమాచారాన్ని సమీపంలోని వాహనాలు పంచుకుంటాయి. దీంతో ప్రమాదకర పరిస్థితుల్లో డ్రైవర్లకు లేదా వాహన సిస్టమ్స్‌కు ముందుగానే హెచ్చరికలు అందుతాయి. తక్షణమే అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుంది. దీంతో ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుంది. ముసాయిదా ప్రకారం.. వెహికల్ టు ఎవ్రీథింగ్ సాంకేతికత ఆధారంగా వీ2వీ వ్యవస్థ పనిచేస్తుంది. మొబైల్ నెట్‌వర్క్‌పై ఆధారపడకుండా ప్రత్యేక రేడియో ఫ్రీక్వెన్సీల ద్వారా వాహనాలు పరస్పరం సందేశాలు మార్చుకుంటాయి. ఇందుకోసం 5.875 +ఎఓ నుంచి 5.925 +ఎఓ బ్యాండ్‌ను కేటాయించారు. 2027 అక్టోబర్ 1 లేదా ఆ తర్వాత తయారయ్యే ఎల్, ఎం, ఎన్ కేటగిరీల వాహనాల్లో ఒకవేళ వీ2వీ కమ్యూనికేషన్ సిస్టమ్స్ అమర్చినట్లయితే అవి ఏఐఎస్-230 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కానీ తప్పనిసరి కాదు. 2028 అక్టోబర్ 1 లేదా ఆ తర్వాత తయారయ్యే ఈ మూడు కేటగిరీల వాహనాలకు మాత్రం వీ2వీ కమ్యూనికేషన్ సిస్టమ్ అమర్చడం తప్పనిసరి. ఈ నిబంధనల అమలుకు వాహన తయారీ సంస్థలు సిద్ధం కావడనికి గానూ దశలవారీ అమలు విధానం తీసుకొస్తున్నట్లు కేంద్రం ముసాయిదాలో పేర్కొంది.

## అస్సాం ప్రజలకు అండగా నీతా అంబానీ: రూ.21 కోట్ల విరాళం!

అస్సాంలో భారీ వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు.. రిలయన్స్ ఫౌండేషన్ అండగా నిలిచింది. రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్‌పర్సన్ నీతా అంబానీ అస్సాం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.21 కోట్ల విరాళాన్ని ప్రకటించారు. వరదలతో నష్టపోయిన ప్రతి కుటుంబం పట్ల తనకు ఎంతో బాధ ఉందని, అస్సాం ప్రజలు ఒంటరిగా లేరని నీతా అంబానీ భరోసా ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో కొనసాగుతున్న రిలయన్స్ సహాయక చర్యలకు అదనంగా ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ ఫౌండేషన్ బృందాలు అస్సాంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సహాయక కార్యక్రమాలు చేపడుతున్నాయి. ముఖ్యంగా శివసాగర్, చరైడియో జిల్లాల్లో అవసరమైన కుటుంబాలకు ఆహారం, తాగునీరు, ఆరోగ్య సేవలు, అత్యవసర వసతి వంటి సహాయాన్ని అందిస్తున్నారు. వాటర్ ప్యూరిఫికేషన్ యూనిట్ల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాల పునరుద్ధరణ, కమ్యూనిటీ కిచెన్ల నిర్వహణతో పాటు వంటరా బృందాల ద్వారా పశువులకు వైద్య సహాయం కూడా అందిస్తున్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ.. నీతా అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఎప్పుడూ అండగా నిలుస్తున్న రిలయన్స్ సహాయం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. వరదల సమయంలో మనుషులతో పాటు పశువులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రిలయన్స్‌కు చెందిన వంటరా (ఝుత్ఝుథు) బృందాలు గ్రామాల్లో పశువుల కోసం వైద్య సహాయం, సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. స్థానిక అధికారులు, గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ప్రాంతాలకు సహాయాన్ని చేరవేస్తున్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమాల ద్వారా వేలాది మంది ప్రజలు ప్రయోజనం పొందారని రిలయన్స్ ఫౌండేషన్ తెలిపింది.




## నితీష్ రాణాపై ప్రతీకారం తీర్చుకున్న దిగ్వేష్ రాఠీ

పురానీ ఢిల్లీ 6 స్పిన్నర్ దిగ్వేష్ సింగ్ రాఠీ, వెస్ట్ ఢిల్లీ లయన్స్ బ్యాటర్ నితీష్ రాణా మధ్య గత సీజన్ ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో జరిగిన వివాదానికి ఆసక్తికరమైన ముగింపు లభించింది. గత సీజన్ ఎలిమినేటర్‌లో రాఠీ, రాణా ఒకరినొకరు కవ్వించుకోగా.. రాణా బ్యాట్‌తో పైచేయి సాధించాడు. ప్రస్తుత సీజన్‌లో భాగంగా ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరు మరోసారి ఎదురెదురుపడగా.. రాణాను ఔట్ చేసి రాఠీ రివెంజ్ తీర్చుకున్నాడు. ఈ ప్రతీకార పర్వం క్రికెట్ అభిమానులను అమితంగా ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే?.. గత సీజన్ ఎలిమినేటర్‌లో రాణా-రాఠీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రాఠీ బంతి వేయడానికి వచ్చి చివరి క్షణంలో ఆగడంతో రాణా కూడా అదే తరహాలో స్పందించాడు. ఆ తర్వాత రాఠీ బౌలింగ్‌లో రాణా భారీ సిక్సర్ కొట్టి, అతడి నోట్‌బుక్ సెలబ్రేషన్‌ను అతడికే అప్పజెప్పాడు. ఆ మ్యాచ్‌లో రాణా 55 బంతుల్లో అజేయమైన 134 పరుగులు చేసి వెస్ట్ ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఆ వివాదానికి సంబంధించి అప్పుడు రాఠీ మ్యాచ్ ఫీజులో 80 శాతం, రాణా 50 శాతం జరిమానా విధించారు. తాజాగా జరిగిన మ్యాచ్‌లో రాఠీ రాణాను ఔట్ చేసి, గత సీజన్‌లో ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకున్నాడు. 11వ ఓవర్ చివరి బంతికి రాఠీ వేసిన బంతిని రాణా రివర్స్ స్వీప్ చేసేందుకు ప్రయత్నించాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా ముందు ప్యాడ్‌కు తగలడంతో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. రాణా కేవలం 3 పరుగులకే వెనుదిరిగాడు. గత సీజన్ చెడు అనుభవం దృష్ట్యా రాఠీ సాధారణంగానే సంబరాలు చేసుకున్నాడు. తన స్టయిల్‌లో నోట్‌బుక్ సెలబ్రేషన్ చేసుకోలేదు. అతడు కామ్‌గానే ఉన్నా, పరోక్షంగా రాణాపై ప్రతీకారం? తీర్చుకున్నట్లైంది. ఈ ఉదంతం సోషల్‌మీడియాలో వైరలవుతోంది. మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్ట్ ఢిల్లీ లయన్స్ 180 పరుగులు చేయగా.. పురానీ ఢిల్లీ 17.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. పురానీ ఢిల్లీ విజయంలో దేవ్ లక్రా (64), అనూజ్ రావత్ (49 నాటౌట్), లలిత్ యాదవ్ (30 నాటౌట్) కీలకపాత్ర పోషించారు. రాఠీకి కేవలం రాణా వికెట్ మాత్రమే లభించింది.




### ఆసీస్, ఇంగ్లండ్ వల్ల కాలేదు.. చరిత్ర సృష్టించిన బీసీసీఐ!

భారత ఆటగాడు అజింక్య రహానే ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే రిటైర్మెంట్ పొందిన ఆటగాళ్లకు బీసీసీఐ పెన్షన్ అందిస్తుంది. రహానే సీనియర్ టెస్టు క్రికెటర్ కావడంతో, అతడు నెలకు పెన్షన్ కింద రూ. 70వేలు అందుకోనున్నాడు. ఈ సంగతి పక్కనబెడితే క్రికెట్ చరిత్రలో బీసీసీఐ (భారత్), ఈసీబీ (ఇంగ్లండ్), క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ సంపన్న బోర్డులుగా గుర్తింపు పొందాయి. కానీ ఈ మూడు బోర్డుల్లో బీసీసీఐ మాత్రమే రిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లకు గౌరవ వేతనం కింద పెన్షన్ అందిస్తుండడం విశేషం. అటు ఆస్ట్రేలియా కానీ.. ఇటు ఇంగ్లండ్ కానీ తమ మాజీ ఆటగాళ్లకు ఎలాంటి పెన్షన్ సౌకర్యం కల్పించడం లేదు. దీంతో క్రికెట్ చరిత్రలోనే మాజీ ఆటగాళ్లకు పెన్షన్ కల్పిస్తున్న ఏకైక బోర్డుగా బీసీసీఐ చరిత్ర సృష్టించింది. బీసీసీఐ అందిస్తున్న పెన్షన్ విధానాన్ని ఒకసారి పరిశీలించి చూద్దాం.

బీసీసీఐ కల్పిస్తున్న పెన్షన్ వివరాలు



??మాజీ క్రికెటర్లు: నెలకు రూ. 58,750
??టెస్టు క్రికెటర్లు: నెలకు రూ. 60 వేలు
??సీనియర్ టెస్టు క్రికెటర్లు: నెలకు రూ. 70 వేలు
??ఫస్ట్ క్లాస్ క్రికెటర్లు: నెలకు రూ. 30 వేల నుంచి 45వేలు
??అంతర్జాతీయ మహిళా క్రికెటర్లు: నెలకు రూ. 52,500
దేశవాళీ మహిళా క్రికెటర్లు: నెలకు రూ. 45వేలు

ఇక దేశవాళీ క్రికెట్‌లో రాష్ట్రాల వారీగా చూసుకుంటే గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ తమ రాష్ట్రం తరపున రంజీ ట్రోఫీ ఆడిన 150 మంది మాజీ క్రికెటర్లకు పెన్షన్‌తో పాటు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శంగా నిలిచింది. మిగతా రాష్ట్రాల బోర్డులు కూడా తమ మాజీ క్రికెటర్లకు తమకు తోచినంత పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.

## స్పోర్ట్స్

### ఆటగాళ్లకు ఫిట్‌నెస్ సమస్యలు.. చీఫ్ ఫిజియోపైనా బీసీసీఐ నజర్!



ఇంటర్నెట్ డెస్క్: యూకే పర్యటనలో వరుస ఓటముల కారణంగా భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ బృందంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ఇప్పటికే జట్టును వీడిన సంగతి తెలిసిందే. గత కొన్నాళ్లుగా ఫీల్డింగ్ దారుణంగా ఉండటంతో భారత జట్టుకు కొత్త ఫీల్డింగ్ కోచ్‌ను బీసీసీఐ నియమించింది. ఇప్పుడు చీఫ్ ఫిజియో కమ్లేశ్ జైన్ (జష్ట్రఅవట జూష్ట్రఎంఅశీ ఖుఎశ్రీవంష్ట్ర జీఖఅఅ)పైనా బోర్డు దృష్టి సారించినట్లు వార్తలు వస్తున్నాయి. శ్రీలంకతో సిరీస్ అనంతరం ఓ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నితిన్ పటేల్ స్థానంలో 2022లో కమ్లేశ్ చీఫ్ ఫిజియోగా బాధ్యతలు స్వీకరించారు. అయితే, గత కొద్ది నెలలుగా భారత (ఠఖుఎ ×అఎఖు) ఆటగాళ్లు ఎక్కువగా గాయాలపాలు కావడం పెద్ద చర్చకు దారితీసింది. హర్షిత్ రాణా, నితీశ్ కుమార్, వాషింగ్టన్ సుందర్ గాయంతో జట్టుకు దూరమయ్యారు. తాజాగా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా లంకతో టెస్టు సిరీస్ నుంచి వైదొలిగాడు. అంతకుముందు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో కెప్టెన్ గిల్, గుర్నూర్ బ్రార్ కండరాలు పట్టేయడంతో ఇబ్బంది పడటం చూశాం. ప్లేయర్ల గాయాల విషయంలో చీఫ్ ఫిజియోగా కమ్లేశ్ పనితీరుపై ప్రధాన కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యలతో అత్యుత్తమ టీమ్‌ను బరిలోకి దింపలేకపోతున్నట్లు అసహనం వ్యక్తం చేసినట్లూ వార్తలు వచ్చాయి.

#### సీవోఈపైనా ప్రశ్నలు

చీఫ్ ఫిజియో కమ్లేశ్ జైన్‌తోపాటు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(జూజు) పనితీరుపైనా అనుమానాలు వస్తున్నాయి. బుమ్రా ఫిట్‌నెస్ టెస్టులో పాసైనట్లు తొలుత సీవోఈ ప్రకటన చేసింది. తీరా, ఒక్క రోజు వ్యవధిలోనే అతడి గాయం ఇంకా మానలేదని.. శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో ఆడటం లేదని వెల్లడించింది. ఇక్కడా మేనేజ్‌మెంట్ సరిగా లేదనే విమర్శలు వస్తున్నాయి. స్క్వాడ్‌లోకి రావాలంటే తీవ్ర పోటీ ఉన్న ఇలాంటి సమయంలో గాయాల వల్ల కెరీర్‌లు డోలాయమానంలో పడే ప్రమాదం ఉందనేది కొందరి వాదన. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా విషయంలోనూ ఇలాంటి తప్పిదాలే జరిగాయి. దీంతో శ్రీలంకతో టెస్టు సిరీస్ అనంతరం కోచింగ్ బృందంతోపాటు ఫిజియో, టీమ్ డాక్టర్ స్థానాల్లోనూ కొత్తవారు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం టీమ్ డాక్టర్‌గా రిజ్వాన్ ఖాన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# విద్యా వ్యవస్థ అంత దారుణమా



**హైదరాబాద్ :** మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు లక్షా పదివేల మంది విద్యార్థులు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పట్టాలు పొందుతున్నారు. కానీ ఈ పట్టాలు చేతపట్టుకుని బయటకు వస్తున్న యువతలో కేవలం పదిహేను శాతం మంది మాత్రమే పరిశ్రమల ప్రమాణాలకు సరిపోతున్నారు. మిగిలిన మెజారిటీ విద్యార్థులు కనీసం ప్రాథమిక కోడింగ్ లేదా కమ్యూనికేషన్ నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పరిస్థితిని ప్రస్తావిస్తూ కఠినమైన పదాలు వాడారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గతంలో కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరు నేతల మాటల శైలి వేరుగా ఉన్నప్పటికీ వారిద్దరి ఆవేదన వెనుక ఉన్న ప్రధాన కారణం మన విద్యావ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన లోపమే.సాంకేతిక విద్య ఈ స్థాయికి దిగజారడానికి ప్రధాన కారణం విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారమయం కావడమే. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ కళాశాలల్లో తగినంత మౌలిక వసతులు అసలే లేవు. ఆధునిక ప్రయోగశాలలు లేకపోవడం అలాగే అనుభవం ఉన్న నాణ్యమైన అధ్యాపకుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా దూసుకుపోతుంటే చాలా కాలేజీలు ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే బోధిస్తున్నాయి. ప్రశ్నాపత్రాలు కేవలం పుస్తకాల్లోని విషయాలను గుడ్డిగా గుర్తుపెట్టుకుని రాసే రీతిలోనే ఉంటున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో సమస్యలను స్వయంగా పరిష్కరించే ధోరణి పూర్తిగా కరువవుతోంది.తల్లిదండ్రులు తమ కష్టపడిన సంపాదనతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు సాయాన్ని కలిపి లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. పిల్లలను ఎంతో ప్రయాసపడి ఇంజినీరింగ్ చదివిస్తే డిగ్రీ పూర్తయ్యాక ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రావడం లేదు. దీనితో నిరుద్యోగ యువత తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. ఇంజినీరింగ్ పాసైన కుర్రాడు కనీసం చిన్న ఉద్యోగానికైనా సరిగ్గా వెళ్లలేకపోతున్నాడనే ఆవేదన పాలకులలో స్పష్టంగా కనిపిస్తోంది. నాయకులు చేసిన తీవ్రమైన వ్యాఖ్యలలో ఎవరి మనోభావాలను కించపరచాలనే ఉద్దేశం లేదు. అక్కడ కనిపిస్తున్నది సమాజం ముందున్న ఒక స్పష్టమైన వాస్తవం.పరిశ్రమల అవసరాలకు తగ్గ ప్రాక్టికల్ నైపుణ్యాలు లేకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన శిక్షణ లేని కారణంగా కనీసం ఒక చిన్న దరఖాస్తును కూడా సరిగ్గా రాయలేని స్థితిలో విద్యార్థులు బయటకు వస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేవలం విమర్శలు సరిపోవు కానీ సరైన ప్రణాళికలు అవసరం. కాలేజీలు కేవలం మార్కులు అలాగే సర్టిఫికెట్లు ఇచ్చే యంత్రాలుగా మారడం వల్ల సమాజానికి ఒరిగేది ఏమీ లేదు. సాంకేతిక రంగంలో ప్రపంచంతో పోటీపడే అర్హతలను అందించేలా విద్యాప్రమాణాలు పూర్తిగా మారాలి. అప్పుడే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుంది.ప్రస్తుత తరానికి అర్థమయ్యేలా సులభమైన మంచి తెలుగులో మన విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసుకోవాలి. యువత కేవలం డిగ్రీ పత్రాల కోసం కాకుండా నిజమైన నైపుణ్యాలు సంపాదించే దిశగా అడుగులు వేయాలి. ప్రభుత్వం కూడా కాలం చెల్లిన సిలబస్‌ను మార్చి పరిశ్రమలకు కావాల్సిన కోర్సులను కాలేజీల్లో ప్రవేశపెట్టాలి. అప్పుడే ఈ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచ వేదికపై గర్వంగా నిలబడగలుగుతాడు. నేటితరం యువతకు కావాల్సింది కేవలం డిగ్రీ కాదు కానీ అద్భుతమైన సృజనాత్మకత. ఈ దిశగా అందరూ కలిసికట్టుగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# కాక్రోచ్ తరహాలో క్రిమినల్ వేస్ట్ పార్టీ?



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల ఉద్యోగార్హతలు, స్కిల్స్ లోపంపై మాట్లాడుతూ చేసిన క్రిమినల్ వేస్ట్ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర తుఫాను రేపాయి. ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నా కనీసం ఒక ఉద్యోగ దరఖాస్తు కూడా సొంతంగా నింపలేకపోతున్నారని, ఇది విద్యావ్యవస్థ పరిధిలో క్రిమినల్ వేస్ట్ అని ఆయన వ్యాఖ్యానించడం విమర్శలకు దారితీసింది. ఈ కామెంట్లపై ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తో పాటు బీజేపీ నేత ఈటల రాజేందర్ వంటి వారు యువతను కించపర్చారని రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డిలు రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. సీఎం వెంటనే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రొఫెషనల్ అర్హతలు, కనీస పోటీ పరీక్ష రాసిన అనుభవం లేని సీఎం యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపిస్తూ, జెన్-జీ యువత , ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ వ్యాఖ్యలపై తిరగబడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. డిజిటల్ మాధ్యమాల్లో రేవంత్ వ్యాఖ్యలపై విద్యార్థుల నిరసనను ఒక రాజకీయ ఉద్యమంగా మార్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా విభాగాలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి.తాజాగా సోషల్ మీడియాలో కాక్రోచ్ అనే పదాన్ని ఒక విమర్శగా ఉపయోగించినప్పుడు, దాన్ని ప్రతిఘటిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ ఎలా పుట్టుకొచ్చిందో, సరిగ్గా అలాగే ఇప్పుడు రేవంత్ వ్యాఖ్యలను రీ-బ్రాండ్ చేస్తూ క్రిమినల్ వేస్ట్ అనే ట్యాగ్‌ను విద్యార్థులు ఒక నిరసన చిహ్నంగా మలుచునేలా చేసేందుకు రాజకీయ పార్టీలు ప్రోత్సాహం ఇస్తున్నాయి. మేము క్రిమినల్ వేస్ట్ కాము.. నవ తెలంగాణ నిర్మాతలము అనే హ్యాష్‌ట్యాగ్‌లు, మీమ్‌లు, షార్ట్ వీడియోలతో జెన్-జీ తీవ్రస్థాయిలో రీ-కౌంటర్లు ఇస్తోంది. ఈ భావోద్వేగాన్ని ప్రతిపక్షాలు క్యాష్ చేసుకోవడానికి క్రిమినల్ వేస్ట్ పార్టీ పెట్టేలా యువజన సమూహాలను ఆన్‌లైన్ వేదికగా ప్రోత్సహించేందుకు సిద్ధమవుతున్నాయి.భారత రాజకీయాల్లో ముఖ్యంగా పొలిటికల్ మీమ్‌లతో ఆడుకునే ప్రస్తుత జెన్-జీ తరం ఎప్పటికప్పుడు సరికొత్త నెరేటివ్‌లను సృష్టిస్తుంది. ఒక వివాదాస్పద పదాన్ని పట్టుకుని దాన్నే ఒక ఐడెంటిటీగా మార్చుకోవడం గ్లోబల్ డిజిటల్ ట్రెండ్. గతంలో కేటీఆర్, ఇతర నేతలు ఉపయోగించిన పదాలను కాంగ్రెస్ ట్రోల్ చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ సీఎం వ్యాఖ్యలను బీఆర్ఎస్ అస్త్రంగా మార్చుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై విద్యార్థులు ఆత్మగౌరవ నిరసనలు తెలుపడానికి ప్రతిపక్ష పార్టీలు వెనకుండి బ్యాకింగ్, టెక్నికల్ సపోర్ట్, ట్రెండింగ్ ప్రోత్సాహాన్ని అందించడం ఖాయంగా కనిపిస్తోంది.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం విద్యాసంస్కరణలేనని కాంగ్రెస్ వర్గాలు సమర్థిస్తున్నాయి. డిగ్రీలు ఉన్నా స్కిల్స్ లేని విద్యార్థులను తీర్చిదిద్దడానికి జర్మనీ, ఫిన్లాండ్ మోడల్స్‌లో మొదటి రెండేళ్లు బేసిక్ విద్య, చివరి రెండేళ్లు ప్రాక్టికల్ విదేశీ లాంగ్వేజెస్, అప్రెంటిస్‌షిప్ నైపుణ్యాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొంటున్నారు. అయితే, విధానపరమైన లోపాన్ని ఎత్తిచూపే క్రమంలో వాడిన క్రిమినల్ వేస్ట్ అనే పదం కమ్యూనికేషన్ ఫెయిల్యూర్‌గా మారి, రాజకీయ ప్రత్యర్థులకు రాజకీయ ఆయుధంగా మారింది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు జెన్-జీ అసంతృప్తిని క్రిమినల్ వేస్ట్ ఉద్యమంగా మార్చేందుకు ఎంత ప్రయత్నించినా, అది ఎంతకాలం మనుగడ సాగిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి:

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా డిజిటలైజేషన్ చేపట్టాలన్నారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ( హేతుబద్ధీకరణ) ప్రక్రియలపై జిల్లాల వారిగా సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉంటే, వారిని ఒకే పోలింగ్ కేంద్రం కిందకు వచ్చేలా రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి.** ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ?కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 81 దరఖాస్తులు రాగా, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు.?పెండింగ్ అర్జీలపై సమీక్ష జిల్లా స్థాయి ప్రజావాణికి సంబంధించి గత వారం వరకు ఉన్న 144 దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి నుంచి వచ్చిన 47 దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## స్వాతంత్రదినోత్సవ వేడుకల సందర్బంగా అన్ని శాఖలు నివేదికలు ఇవ్వాలి

**జయశంకర్ భూపాలపల్లి** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమ ప్రగతి నివేదికలను ఈ నెల 7వ తేదీ నాటికి అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.? కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల ద్వారా సాధించిన పురోగతి, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన పూర్తి నివేదికలను ఆగస్టు 7లోగా డిపిఆర్ఓకు అందించాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టంచేశారు.పారిశుధ్యం, అలంకరణ, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రోటోకాల్‌కు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**రామడుగు :** రామడుగు మండలం వన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. గర్భవతులు బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలని పిల్లలు పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలని పిల్లలకు రెండు సంవత్సరాలు నిండే వరకు ఖచ్చితంగా తల్లిపాలు కొనసాగిస్తూ పిల్లలకు మంచి పోషక ఆహారం తినిపించాలని ముర్రుపాలు తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తల్లులకు సూపర్వైజర్ రేణుక వివరించారు.

## అందుబాటులోకి తొలి ప్రైవేట్ ఆయిల్ పామ్



**ఖమ్మం :** తెలంగాణలో తొలి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ఖమ్మం జిల్లా అంజనాపురంలో ఈ నెల 20న ప్రారంభం కానుంది. గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడితో 113.5 ఎకరాల్లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా 700 మందికి ఉపాధి లభించనుంది. మలేసియా భాగస్వామ్యంతో దేశంలోనే తలమానికంగా నిలిచే సీడ్ గార్డెన్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మరో ఆరు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రముఖ గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని అంజనాపురం గ్రామపంచాయతీలో ఈ మెగా ప్రాజెక్టును నిర్మించింది. దాదాపు రూ.300 కోట్ల భారీ పెట్టుబడితో 113.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ సమీకృత పరిశ్రమను ఈ నెల 20న ప్రారంభించేందుకు సంస్థ సర్వ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఆహ్వానించారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 700 మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ పరిశ్రమలో ఇప్పటికే నర్సరీ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతుండగా.. దాదాపు మూడు లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1.40 లక్షల మేలైన మొక్కలను రైతులకు సరఫరా చేశారు. ఈ పరిశ్రమ పరిధి కిందికి సంగారెడ్డి జిల్లాతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని 12 మండలాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ సరికొత్త ఫ్యాక్టరీతో తెలంగాణలో ఆయిల్‌పామ్ పరిశ్రమల సంఖ్య నాలుగుకు చేరుకోనుంది. ప్రస్తుతం భద్రాద్రి జిల్లాలోని అప్పారావుపేటలో గంటకు 90 టన్నులు, అశ్వారావుపేటలో గంటకు 30 టన్నులు, సిద్దిపేట జిల్లా నర్మెటలో గంటకు 30 టన్నులతో కర్మాగారాలు నడుస్తుండగా.. అంజనాపురం కర్మాగారం గంటకు 15 టన్నుల సామర్థ్యంతో అందుబాటులోకి వస్తోంది. ఇదే కాకుండా కల్లూరుగూడెం, బీచ్‌పల్లి, ఇంచర్ల, పెద్దరాత్‌పల్లి, సంకిరెడ్డిపల్లి, యాచారంలలో నిర్మాణ దశలో ఉన్న మరో ఆరు కర్మాగారాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టులో ఏర్పాటు కానున్న సీడ్ గార్డెన్ దేశానికే తలమానికంగా నిలవనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మలేసియా కంపెనీ భాగస్వామ్యంతో గోద్రెజ్ సంస్థ ఈ విత్తన తోటను అభివృద్ధి చేస్తోందని ఆయన తెలిపారు. దీని ద్వారా రైతులకు తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలు లభిస్తాయని ఇవి అంతర్గత పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రైవేటు సమీకృత పరిశ్రమ రాకతో తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం మరింత వేగంగా పెరగనుందని ఆయన వెల్లడించారు. సాంప్రదాయ పంటలకు భిన్నంగా అధిక లాభాలను ఇచ్చే వాణిజ్య పంటలను తమ ప్రభుత్వం ప్రొత్సహిస్తుందని చెప్పారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే

**విశాఖపట్నం :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేననే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వైఎస్సార్సీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. భూసేకరణ పూర్తి చేయడం, కోర్టు చిక్కులను తొలగించడం, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం వంటి కీలక నిర్ణయాలు జగన్ హయాంలోనే జరిగాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, చంద్రబాబు 'కొబ్బరికాయ కొట్టింది నేనే, గుమ్మడికాయ కట్టింది నేనే' అని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఎవరైనా కొబ్బరికాయ కొట్టగలరని ఎద్దేవా చేశారు. అసలైన ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను 81% జగన్ ప్రభుత్వం మాత్రమే పూర్తి చేసిందని తెలిపారు.

## రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ప్రభుత్వం ఆర్భాటం చేస్తోంది

**పరిశ్రమలకు సరైన వాతావరణం కల్పించడంలో పూర్తిగా విఫలమైంది.**

**ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్**

రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ప్రభుత్వం ఆర్భాటం చేస్తోందే తప్ప, పరిశ్రమలకు సరైన వాతావరణం కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ విమర్శించారు.ఆంధ్రప్రదేశ్‌లో రూ. 6,700 కోట్ల పెట్టుబడితో టాటా పవర్ కంపెనీ ఏర్పాటు కావాల్సి ఉండేదని, కానీ ఇక్కడి పరిస్థితులు నచ్చక తమ ప్రాజెక్టును వారు ఏపీ నుంచి ఒడిశాకు తరలిపోయారని తెలిపారు. ప్రభుత్వం చెబుతున్నట్లు ఇక్కడ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' లేదని, అంతా 'క్యాష్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నడుస్తోందని విమర్శించారు. టాటా వంటి నీతి, నియమాలు పాటించే సంస్థలు లంచాలు ఇవ్వలేక రాష్ట్రం వీడి వెళ్తున్నాయని ఆరోపించారు.

## ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**రామడుగు:** బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు తో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి విడుదల చేసిన నీళ్లను కాళేశ్వరం నీళ్లు అని తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల వైఖరిని ఖండిస్తూ రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయం లో గోదావరి నది మీద శ్రీరాం సాగర్ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లను నిర్మించి తెలంగాణ ను సస్యశామలం చేయడం జరిగిందన్నారు.ఈ బిఆర్ఎస్ అధికారం లో వున్నప్పుడు లక్ష కోట్ల ప్రజా ధనాన్ని వృధా చేసి కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు అది కుంగి పోయిందని నీటిని ఎత్తితే ప్రాజెక్టు భారీ ప్రమాదానికి గురి అవుతుందని జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డిఎస్ఏ) స్వయంగా నివేదిక పంపించడం జరిగిందన్నారు. కానీ ఈ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన రాష్ట్ర ప్రజలు మీ నాయకుడిని మీ పార్టీని రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నువ్వు ఎన్ని విష ప్రచారాలు చేసిన ఈ సారి నియోజక వర్గం లో నీకు డిపాజిట్ కూడా రాదని అసలు నీకు ఫస్ట్ మీ పార్టీ లో టికెట్ ఇస్తారో లేదో అనే అనుమానం మీదనే వుందట మీ అధిష్ఠానం నువ్వు కూడా నీతులు చెప్తే ఎలా అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్ప శ్రీనివాస్ రెడ్డి మంత్రి మహేందర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ నాగభూషణ్ రెడ్డి సువిన్ యాదవ్ ఉప్పని అంజని ప్రసాద్ ఆరు మండలాల మార్కెట్ కమిటీ పాలకవర్గం సింగిల్ విండో పాలకవర్గం రైతులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘ది ప్యారడైజ్’తో నాని కొత్త రికార్డు.. ప్రీ రిలీజ్ బిజినెస్‌లో కెరీర్ బెస్ట్!



నేచురల్ స్టార్ నాని మార్కెట్ రోజురోజుకూ విస్తరిస్తుండగా, ఆయన నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం ‘ది ప్యారడైజ్’ విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. థియేట్రికల్ హక్కుల వ్యాపారంలో ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యధిక ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదు చేసిన చిత్రంగా నిలిచే దిశగా దూసుకెళ్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లోనే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్ రూ.82 కోట్ల నుంచి రూ.84 కోట్ల వరకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో నాని మార్కెట్ స్థాయి మరో మెట్టుకు చేరిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వీశీజఅవం సినిమా నైజాం థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుమారు రూ.37 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఒప్పందంలో రికవరీ క్లాజ్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ డీల్‌లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ, నిర్మాత సుధాకర్ చెరుకూరి భాగస్వాములుగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. నైజాం ప్రాంతంలోనే ఈ స్థాయి బిజినెస్ జరగడం నాని కెరీర్‌లో అరుదైన మైలురాయిగా భావిస్తున్నారు. కోస్తాంధ్ర హక్కుల కోసం కూడా డిస్ట్రిబ్యూటర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు సమాచారం. అక్కడ కూడా సుమారు రూ.35 కోట్ల స్థాయిలో బిజినెస్ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటు రాయలసీమ (సీడెడ్) హక్కుల విషయంలో నిర్మాతలు రూ.12 కోట్ల నాన్-రిఫండబుల్ అడ్వాన్స్ కోరుతున్నట్లు తెలుస్తోంది. పలువురు డిస్ట్రిబ్యూటర్లు ఆసక్తి చూపుతున్నప్పటికీ, తుది ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో నాని నటించిన ‘హిట్ 3’ సినిమా సుమారు రూ.40 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్‌తో ఆయన కెరీర్‌లో అత్యధిక రికార్డు సృష్టించింది. ఇప్పుడు ‘ది ప్యారడైజ్’ ఆ సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తూ కొత్త బెంచ్‌మార్క్‌ను నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. ‘దసరా’, ‘సరిపోదా శనివారం’ వంటి వరుస విజయాలతో నాని పాన్ ఇండియా మార్కెట్ మరింత బలపడిందని ఈ బిజినెస్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ‘ది ప్యారడైజ్’ ను సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. విడుదలకు ఒక రోజు ముందు అంటే సెప్టెంబర్ 23న ఇండియా, ఓవర్సీస్ మార్కెట్లలో ప్రత్యేక ప్రీమియర్ షోలను కూడా నిర్వహించనున్నట్లు సమాచారం.



# వీళ్లకు వయసు పెరుగుతోందా? తగ్గుతోందా?

డైట్, గ్లామర్ మెంటైన్ చేయాలంటే సామాన్యులకు కష్టం గానీ సెలబ్రిటీలకు చాలా సింపుల్. ఎందుకంటే కొందరు 50-60 ఏళ్లొచ్చినా సరే యంగ్‌గా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తుంటారు. ఇప్పుడు సెలబ్రిటీ జంట సూర్య-జ్యోతిక కూడా అలానే షాకిచ్చారు. వీళ్లు కలిసి దిగిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత 30 ఏళ్లుగా నటుడిగా చేస్తున్న సూర్య.. ‘విశ్వనాథ్ అండ్ సన్స్’తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. వచ్చే వారం ఈ మూవీ థియేటర్లలోకి రానుంది. దీని ప్రమోషన్లలో ఓ పక్క బిజీగా ఉన్నప్పటికీ మరోవైపు భార్యతో కలిసి ఓ మ్యాగజైన్ కోసం ఫొటోషూట్‌లో పాల్గొన్నాడు. బ్లాక్ అండ్ వైట్, కలర్ గ్రేడింగ్‌తో ఉన్న ఈ ఫొటోల్లో డిజైనర్ దుస్తుల్లో వీళ్లిద్దరూ కనువిందు చేశారు. ఇవి చూసిన చాలామంది వీళ్లకు వయసు తగ్గుతోందా? అని మాట్లాడుకుంటున్నారు. సూర్య సినిమాలతో బిజీగా ఉండగా జ్యోతిక కూడా సెకండ్ ఇన్నింగ్స్‌లో హిందీలో మూవీస్ చేస్తోంది. కొన్నాళ్ల క్రితం ఈమె ‘సిస్టమ్’ అనే వెబ్ సిరీస్ చేసింది. తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతున్న దీనితో సక్సెస్ అందుకుంది.

# ‘అగధ’ ట్రైలర్ విడుదల.. మంత్ర తంత్రాల రహస్యాలతో ఉత్కంఠ రేపుతున్న ఎంఎస్ రాజు!




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు మరో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ ‘అగధ’ ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ పతాకం బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్నారు. ఆగస్టు 14న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. అందులో భాగంగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్లింగ్ ప్రపంచంలోకి తీసుకెళ్తోంది. ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టరీ, ఆధ్యాత్మికత, మంత్ర తంత్రాల నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు. “మంత్ర తంత్ర విద్యలకు అందని శక్తి ఉంది... దాని గురించి నాకు తెలియాలి” అంటూ కామాక్షి భాస్కర్ల చెప్పే డైలాగ్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమాలో అతీంద్రియ శక్తులు, రహస్యాల చుట్టూ తిరిగే కథ ఉండబోతుందనే సంకేతాలు ఇచ్చారు. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ ట్రైలర్‌కు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఉత్కంఠను పెంచేలా ఎంఎస్ రాజు కథనాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. మిస్టరీతో పాటు భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను సమతూకంగా మేళవించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కామాక్షి భాస్కర్ల తన పాత్రలో ఎంతో ఎమోషన్‌ను ప్రదర్శించగా, శ్రవణ్ రెడ్డి కూడా కథలో కీలకమైన పాత్రలో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. వీరితో పాటు ఇతర నటీనటులు కూడా కథకు తగ్గట్టుగా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ఎంఎస్ రాజు గతంలో కుటుంబ కథా చిత్రాలు, ప్రేమకథలతో విజయాలు అందుకున్నప్పటికీ, ఈసారి పూర్తిగా భిన్నమైన జానర్‌ను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అతీంద్రియ శక్తులు, మంత్ర తంత్రాలు, పురాతన రహస్యాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో చిత్రబృందం ఉంది. ఇప్పటికే ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. విజువల్స్, కాన్సెప్ట్, కామాక్షి భాస్కర్ల నటనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ‘అగధ’ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాల్సి ఉంది.

# నాని సమర్పణలో నితిన్ కొత్త చిత్రం

## ‘అలియాస్ రుక్మిణీ’ టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి రేపిన మేకర్స్!

హీరోగా వరుస విజయాలతో దూసుకుపోతూనే, అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు నేచురల్ స్టార్ నాని. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తాజాగా నాని సమర్పణలో హీరో నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న కొత్త చిత్రానికి ‘అలియాస్ రుక్మిణీ ’ అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఈ చిత్రానికి యువ దర్శకుడు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో కొత్తదనం, ఆసక్తికరమైన కాన్సెప్ట్ ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ వీడియోకు నాని అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్ ప్రారంభంలో నితిన్ ఇంజినీరింగ్ పుస్తకాల మధ్య నిద్రపోతూ కనిపిస్తాడు. అయితే అతని ముందు కనిపించే పుస్తకాల పేర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ‘గరం గోపాల్’, ‘ఆమెకు ఆమెంటే ఇష్టం’, ‘వత్రం వెంకన్న’ వంటి వినూత్న శీర్షికలతో ఉన్న పుస్తకాలను చూపిస్తూ వాటి రచయితగా ‘రుక్మిణి’ అనే పేరును ప్రస్తావిస్తారు. దీంతో ఈ రుక్మిణి ఎవరు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరుగుతుంది.ఆ సమయంలో నాని వాయిస్ ఓవర్‌లో రుక్మిణి గురించి వివరిస్తుండగా, చివర్లో నితిన్ “ఆమె నా భార్య” అని చెప్పడం గ్లింప్స్‌కు ఆసక్తికర ముగింపునిచ్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. ‘అలియాస్ రుక్మిణి’ అనే టైటిల్ వెనుక ఉన్న రహస్యం ఏమిటి? రుక్మిణీ పాత్ర కథలో ఎంత కీలకమనే అంశాలపై చర్చ మొదలైంది. నితిన్ కెరీర్‌లో ఇది మరో విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం అని తెలుస్తోంది. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో పాటు ఒక ప్రత్యేకమైన కాన్సెప్ట్‌ను ఈ సినిమాలో మేకర్స్ చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది.నాని సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గతంలో నాని నిర్మాణంలో వచ్చిన పలు చిత్రాలు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకాదరణ కూడా పొందాయి. దీంతో ‘అలియాస్ రుక్మిణి’ కూడా కంటెంట్ ఆధారిత చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. త్వరలోనే హీరోయిన్, ఇతర నటీనటులు, విడుదల తేదీకి సంబంధించిన పూర్తి వివరాలను చిత్రబృందం ప్రకటించనుంది. టైటిల్ గ్లింప్స్‌తోనే ఆసక్తిని పెంచిన ‘అలియాస్ రుక్మిణి’ ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967